## పరిచయం

# యేసు యొక్క ఆదరణ మాటలు

మత్తయి, మార్కు, లూకా సువార్తలు ఇవ్వని సమాచారాన్ని యోహాను సువార్త మనకు అందిస్తుంది. ఈ విషయము మనలను ఐదు అధ్యాయాల (13-17 అధ్యాయాలు) పై శ్రేణిలో ఉంచుతుంది. సమాంతర సువార్తలు, ముఖ్యముగా, ప్రభురాత్రి భోజన స్థాపనను నొక్కి చెప్పుతుండగా, యేసు మరణం మరియు వెడలిపోవుటను ఎదుర్కొనుటకు అపొస్తులులను సిద్ధపరచుటకు వారితో మాట్లాడిన యేసు యొక్క సంభాషణను యోహాను నొక్కి చెప్పుచున్నాడు.

యేసు అపొస్తులులతో మాట్లాడినప్పుడు, వారిని ఒంటరిగా, అనాథలుగా విడువనని వారికి మరల మరల అభయమిచ్చాడు. 14వ అధ్యాయంలో వారికొరకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నానని మరియు వారు అక్కడకు రావచ్చునని వారితో చెప్పాడు. ఈ మధ్య కాలంలో వారేమి అడిగినను ఆయన చేస్తానని చెప్పాడు. దానితో పాటు, పరిశుద్ధాత్మ తన ప్రత్యక్షత, బయల్పాటు మరియు ఉనికిని కొనసాగించుట ద్వారా వారి సహాయకుడుగా ఉంటాడు. సహాయకుడు సమస్త విషయములను బోధించును. “శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను” (14:27) అని యేసు ప్రకటించాడు.

15వ అధ్యాయంలో, “నాయందు నిలిచి యుండుడి, మీయందు నేనును నిలిచియుందును” (15:4) అని చెప్పుచూ కొనసాగించాడు. ద్రాక్షవల్లి దాని తీగెల సన్నిహిత బాంధవ్యము గురించి ఆయన వారికి వివరించాడు. లేదు, యేసు వారిని అనాథలుగా విడుచుటలేదు. ఆయన ఒకరినొకరు ప్రేమించవలెనని మరియు వారిని ఎలా ఎన్నుకొన్నాడో మాట్లాడుతూ కొనసాగే వారి బాంధవ్యమును గురించి వారికి చెప్పాడు.

16వ అధ్యాయంలో ఆశ్చర్యముగా ఈలాగు చెప్పాడు, “... నేను వెళ్ళిపోవుట మీకు ప్రయోజనకరము; నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు” (16:7). తర్వాత ఆయనను మరలా వారు చూస్తారని వాగ్దానము చేశాడు. “మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించును” (16:23బి) అని యేసు చెప్పిన మాటలను అపొస్తులులు వినుట వారికి ఎంత అదరణ!

ఆయన ఈ విధముగా ముగించాడు, “నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాననెను” (16:33). అభయము మరియు నిరీక్షణ సందేశముతో అపొస్తులులను యేసు ఆదరించాడు.

## యేసు ఎలా ఆదరణ పొందాడు?

యేసు మాటలు ఆయన అపొస్తలులకు గొప్ప ఆదరణను కలిగించాయి – కానీ ఆయన సిలువ మరణమునకు ముందు ఆ క్లిష్ట సమయములో, మానవ రూపంలో ఉన్న మన ప్రభువునకే ఆదరణ కావలిసి వచ్చెను. ఈ చీకటి కాలములో కూడా యేసు భరించాడో, యేసుని అడ్డుకుందో, ఆదరించిందేదో యోహాను 13–17 అధ్యాయాలు మనకు చూపుతున్నాయి.

*ఆయన తన తండ్రితో ఉన్న బాంధవ్యమును చూస్తూ భరించాడు.* “తండ్రి తన చేతికి సమస్తము అప్పగించెనని, తాను దేవునియొద్దనుండి బయలుదేరి వచ్చెననియు, దేవునియొద్దకు వెళ్లవలసి యున్నదని యేసు ఎరిగి” (13:3) ఈ కష్ట కాలంలోనికి వెళ్ళాడు. ఆయన దేవుని కుమారుడు. ఆయన తండ్రియొద్దనుండి వచ్చాడు మరియు త్వరలోనే శాశ్వతమైన స్థలమునకు వెళ్ళతాడు. యేసు తనను తాను తండ్రికి అప్పగించుకొనుట మరియు తండ్రితో ఉన్న తన సన్నిహిత సంబంధాన్ని యోహాను 17లోని ఆయన ప్రార్థన వివరిస్తుంది.

ఆయన భవిష్యత్తును చూచుటవలన బలముపొందాడు. ఆయన శ్రమను, మరణమును ఎదుర్కొనవలసియుండెను, కానీ తరువాత పరలోకమందున్న తండ్రియొద్దకు వెళ్లగలడు (14:2, 12, 28; 16:10, 28).

*ఆయన అనుచరులను గురించి ఆలోచించుటవలన ఆదరణ పొందాడు.* ఆయన ఎన్నుకొన్నవారిని యేసు ప్రేమించాడు: “లోకములో ఉన్న తనవారిని ప్రేమించి, వారిని అంతమువరకు ప్రేమించెను” (13:1).

గొప్ప శ్రమల మధ్య తండ్రితో మనకున్న బాంధవ్యమును, దేవుని కృపవలన మనం పొందబోవు భవిష్యత్తును, మరియు మన భౌతిక కుటుంబం మరియు ఆత్మీయ కుటుంబమైన సంఘం యెడల మనకున్న ప్రేమను జ్ఞాపకం చేసుకొనుటవలన ఎంతో గొప్ప ఆదరణను కలిగియుంటాం.